క్లుప్తంగా

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి



అంగన్‌వాడీని పరిశీలిస్తున్న సీడీపీవో నర్సమ్మ

తాంసి: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సీడీపీవో నర్సమ్మ సూచించారు. శుక్రవారం భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల హాజరుశాతం పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. వారి వెంట అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ, హెల్పర్ లక్ష్మి, తదితరులు ఉన్నారు.

మంగ్లీలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని వాన్‌వాట్ గ్రామ పంచాయతీ పరిధిలోని మంగ్లీ గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు మార్గం లేకపోవడంతో కాలినడకన వెళ్లి, 115 మందికి వైద్య పరీక్షలు చేశారు. గర్భిణులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు టీకాలు వేసినట్లు మెడికల్ ఆఫీసర్ సర్ఫరాజ్ తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్ బొమ్మెత సుభాష్, హెల్త్ అసిస్టెంట్లు ముయ్యాలమోతి, పవర్ ప్రేమ్‌సింగ్, రాథోడ్ నారాయణ, ఆడ జారు, కవిత, పార్వతి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న యశోద

ఆదిలాబాద్‌రూరల్: ప్రతిఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ యశోద అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో చట్టాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, బాల్య వివాహాలు, సైబర్‌క్రైం గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది కోటేశ్వర, కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపాల్ ఆగస్టీన్, తదితరులు పాల్గొన్నారు.

'ధర్మసమాజ్‌తోనే పేదలకు న్యాయం'



మాట్లాడుతున్న గణేష్ మహరాజ్

ఆదిలాబాద్‌రూరల్: ధర్మ సమాజ్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ మహరాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ. 33 వేల కోట్ల బడ్జెట్‌తో ఆధునిక విద్యా విధానంతో కేజీ టు పీజీ విద్యనందించడం జరుగుతుందన్నారు. ఉచిత వైద్యం, రైతులకు, రైతు కూలీలకు, కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. సమావేశంలో ప్రచార కమిటీ సభ్యులు గంగన్న, పవన్, రాజీవ్, రవి, సంతోష్, తిరుపతి, నవీన్, సురేశ్, సాయి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలింపు

నార్నూర్: మండలంలోని గుండాల గొండుగూడ గ్రామానికి చెందిన సలాం ముక్తాబాయి అనే గర్భిణీ వైద్యాన్ని నిరాకరించడంతో శుక్రవారం పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్ గ్రామానికి చేరుకొని 108లో ఉట్నూర్ ఆస్పత్రికి తరలించారు. ముక్తాబాయి గత కొన్ని రోజులుగా రక్తహీనతతో బాధపడుతోంది. శుక్రవారం వైద్య పరీక్షల్లో రక్తం తక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఉట్నూర్ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. ఆమె వెళ్లేందుకు నిరాకరించడంతో కుటుంబసభ్యులకు, ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి 108లో ఆసుపత్రికి తరలించారు. వారి వెంట సిబ్బంది హిమబిందు, ఏఎన్‌ఎం విద్యారాణి, ఆంగన్‌వాడీ టీచర్ సీతబాయి, గ్రామ పటేల్ శ్రీరాం పాల్గొన్నారు.

లంపీస్కిన్‌తో ఎద్దు మృతి

తాంసి: మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన రైతు పరమేశ్వర్‌కు చెందిన ఎద్దుకు పది రోజుల క్రితం లంపీస్కిన్ వ్యాధి సోకింది. వైద్యం చేయించిన ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో శుక్రజువారం మృతి చెందింది. పశువైద్యాధికారులు స్పందించి పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాడు.

ఎక్కడి సమస్యలు అక్కడే..

- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవు
- గ్రామాలకు మట్టి రోడ్లే దిక్కు
- నీటి మూటలుగానే నేతల హామీలు
- సమస్యలు పరిష్కరించే వారికే మద్దతు అంటున్న ప్రజలు



సిరికొండ: అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజులు మాత్రమే సమయం ఉండడంతో అభ్యర్థులు ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ఉచిత హామీలు ఇస్తున్నారు. కానీ మండలంలో నెలకొన్న సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదు. నూతనంగా ఏర్పడిన సిరికొండ మండలం రెండు నియోజకవర్గాలలో ఉండడంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అయితే ఈసారి మండలాన్ని అభివృద్ధి చేసే వారికే పట్టం కడుతామని ఓటర్లు చెబుతున్నారు.

రోడ్డు సౌకర్యం లేక..

మండలం ఏర్పాటుతో ఖానాపూర్ నియోజకవర్గం ప్రజలు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇంద్రవెల్లికి వెళ్లే దూరభారం తప్పిందని, తమకు రోడ్డు సౌకర్యంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తారని సంబురపడ్డారు. కానీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. మండల కేంద్రం నుంచి వాయిపేట్ వరకు రోడ్డు సౌకర్యం లేక 30 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర సమయంలో కనీసం అంబులెన్స్‌లు కూడా వెళ్లలేని పరిస్థితి. దీనికి తోడు మండల కేంద్రంలో పీహెచ్‌సీ కూడా అందుబాటులో లేదు. మండలానికి డబుల్ రోడ్డు లేక, రవాణా వ్యవస్థ కుంటుపడుతుంది. ఇచ్చోడ నుంచి సిరికొండ మీదుగా ఇంద్రవెల్లికి డబుల్ రోడ్డు మంజూరు చేసి రవాణా వ్యవస్థను మెరుగుపర్చాలని ఓటర్లు కోరుతున్నారు.

ప్రాజెక్టు ఎత్తు పెంచితే మేలు..

మండలంలో ఉన్న చిక్‌మాన్ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 0.144 టీఎంసీలు కాగా ఎత్తు 381 మీటర్లు, మూడు ఎకరాల్లో ఉన్న ఈప్రాజెక్టు 3200 ఎకరాలకు మాత్రమే సాగు నీటిని అందిస్తోంది. అది కూడా చాలీచాలనీ నీటితో రైతులు గోసలు పడుతున్నారు. ప్రాజెక్టు ఎత్తు పెంచి, మండలంలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

మౌలిక వసతులు కరువు..

మండలంలో మౌలిక వసతులు కరువయ్యాయి. రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్‌స్టేషన్‌లకు సొంత భవనాలు లేక పోవడంతో ప్రజలు, సిబ్బంది తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీలు నీటిమూటలుగానే మిగిలాయి. ఈసారి సమస్యలు పరిష్కరించే వారినే ఎన్నుకుంటామని మండల ఓటర్లు చెబుతున్నారు.

మట్టి రోడ్డే దిక్కు..



నాకు ఊహ తెలిసినప్పటి నుంచి మండల కేంద్రానికి మట్టి రోడ్డే మీదనే ప్రయాణం చేస్తున్నాం. ప్రతీ ఎన్నికలప్పుడు నాయకులు వచ్చి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం అని హామీలు ఇస్తున్నారు. కానీ అమలు చేయడం లేదు. రోడ్డు సౌకర్యం కల్పించిన వారికే మా మద్దతు ఉంటుంది.

– పెరుమండ్ల లింగన్న, సాత్‌మోరి గ్రామం

జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలి. మండలంలో విద్య వ్యవస్థ గాడిలో పెడితే, విద్యార్థులకు భవిష్యత్ ఉంటుంది. ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

– అలకుంట మహేశ్, విద్యార్థి, సిరికొండ

ప్రాజెక్టు ఎత్తు పెంచాలి



చిక్‌మాన్ ప్రాజెక్టు ఎత్తు పెంచి మండలంలోని ప్రతీ రైతు పొలానికి సాగునీటిని అందేలా చూడాలి. ఎన్నికల్లో అన్ని పార్టీల ప్రధాన హామీ చిక్‌మాన్ ప్రాజెక్టు ఎత్తు పెంచడమే అయి ఉండాలి. ఇచ్చిన హామీని గెలిచిన వెంటనే అమలు చేయాలి.

– సాయిని స్వామి, యువరైతు, సిరికొండ

దేశ భవిష్యత్‌ను ఆలోచిస్తున్న యువత



మాట్లాడుతున్న సోయం బాపురావు

ఇచ్చోడ: యువత దేశ భవిష్యత్‌ను ఆలోచిస్తూ.. బీజేపీ పాలనను కోరుకుంటున్నారని బోథ్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి, ఎంపీ సోయం బాపురావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముఖరా(కె)లో పలువురు బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రంలోని బీజేపీ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాల్లో వైకుంఠధామం, పల్లెప్రకృతి వనం, ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకే కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి సూర్యకాంత్ గిత్తె, జిల్లా ఉపాధ్యక్షుడు కదం బాబారావు, మాధవ్ అమ్టె, కొల్లూరి చంద్రశేఖర్, బోస్లే దశరథ్, కేంద్రే నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

సిరికొండ: బీఆర్‌ఎస్ మండల మండలాధ్యక్షుడు గోర్బండ్ బాలాజీ శుక్రవారం బోథ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపురావు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల రైతుసమితి అధ్యక్షుడు బత్తుల అశోక్, నాయకులు గంగాధర్, సునీల్ ఉన్నారు.

గెలుపు కోసం కృషి చేయాలి

తలమడుగు: బీజేపీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శుక్రవారం ఎంపీ సోయం బాపురావు నివాసంలో మండల కేంద్రానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు చాకటి దశరథ్, రమణ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పాయల్ శంకర్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాయల్ శంకర్

ఆదిలాబాద్: ఇటీవల బీజేపీలో చేరిన బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ శుక్రవారం కలిశారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శాలువాతో సన్మానించారు. పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేయాలని కోరారు.

బోథ్: బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొర్ల రాజు యాదవ్ ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బీజేపీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించారు.

'సమస్యలు పరిష్కరించే వారికే మద్దతు'



మాట్లాడుతున్న భరత్ వాఘ్మారే

ఉట్నూర్‌రూరల్: గిరిజనేతరుల సమస్యలు పరిష్కరించే అభ్యర్థికే మద్దతు తెలుపుతామని గిరిజనేతరుల సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక శిశు మందిర్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌వాఘ్మారే, రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గం శేఖర్‌లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో గెలిచిన నాయకులు ఎవరూ కూడా గిరిజనేతరుల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఖానాపూర్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో తమకు అనుకూలం ఉన్న అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో దావుల రమేశ్, మసూద్, జాడి రాజారెడ్డి, బొట్టు ఖాన్, సోషియాన్, సంజ్, అనీల్, దీపక్‌సింగ్ షేకావత్, బ్రిడ్జిలాల్ పాల్గొన్నారు.

'అవినీతి సొమ్మును కక్కిస్తాం'



ఓటు అభ్యర్థిస్తున్న పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అవినీతి, అక్రమాలకు పాల్పడి వెనుకేసుకున్న సొమ్మును అధికారంలోకి వచ్చిన వెంటనే కిక్కిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని కచికంటి, చిట్యాల్‌బోరి, సాసైటీగూడ, చింతల్‌గూడ, కొత్తూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అక్రమంగా సంపాదించుకున్న డబ్బుతో హైదరాబాద్‌లో భారీ భవనాలు నిర్మించుకున్నారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన హామీలపై జోగు రామన్నను నిలదీయాలన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కుంచెట్టి సంతోష్, మయూర్ చంద్రా, కేసి భార్గవ్, గంగారెడ్డి, వెంకన్న, ముకుంద్, వినోద్, స్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంను కేటాయించాలని వినతి



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

తాంసి: భీంపూర్ మండలంలోని నిపాని ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం సంతోష్ కుమార్‌ను తిరిగి పాఠశాలకు కేటాయించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డీఈవో ప్రణీతకు వినతిపత్రం అందజేశారు. హెచ్‌ఎం సంతోష్ కుమార్ డిప్యూటేషన్‌పై జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్నాడని, తిరిగి పాఠశాలకు కేటాయించాలని కోరారు. సర్పంచ్ రాజన్న, ఉప సర్పంచ్ ప్రణీత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

బోథ్: భారతీయ స్టేట్ బ్యాంకుచే స్థాపించిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ, భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పురుషులు వివిధ రంగాల్లో ఉచితశిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీ రిపేరింగ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సెల్‌ఫోన్ రిపేరింగ్, టూ వీలర్ మెకానిక్‌లో 30 రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. పదో తరగతి చదివి ఉండాలన్నారు. 18 నుంచి 45 మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో ఎస్బీఐ ఆర్‌ఎస్‌ఈటీఐ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

'ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించడం లేదు'



మాట్లాడుతున్న అడ్డి భోజారెడ్డి

ఆదిలాబాద్: ప్రతిపక్షాలకు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనిపించడం లేదని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి పాయల్‌శంకర్ కేంద్రం నుంచి ఎన్ని నిధులు తీసుకువచ్చారో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే జోగు రామన్న నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేశాడన్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థిని సొంత నేతలే వ్యతిరేకిస్తున్నారని, ప్యాకేజీలు ఇచ్చి నాయకులను పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. సమావేశంలో ఇజ్జగిరి నారాయణ, జగదీష్, గంగాధర్, వామన్, సతీష్ పాల్గొన్నారు.

పల్లెల రూపురేఖలు మారాయి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

బేల: తెలంగాణలో బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధితోనే పల్లెల రూపురేఖలు మారాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని సాంగ్వి(జి), జామడ, పాతగూడ, సైద్‌పూర్, రేణిగూడ, డౌన, చిన్నుగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, తాక్రే గంభీర్, సతీష్ పవార్, తన్వీర్ ఖాన్, ప్రమోద్‌రెడ్డి, రాథోడ్ రోహిదాస్, కుడిమెత కిష్టు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పేదల సంక్షేమం

కైలాస్‌నగర్: బీఆర్‌ఎస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 35వ వార్డు పరిధిలో ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే జోగు రామన్నకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు 70 ఏళ్లు పాలించి ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేశాయన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, అబ్దుల్, కొండా గణేష్, అతీక్, ఇబ్బు, రాము, నయీం, జలీల్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష



మాట్లాడుతున్న అరుణ, నాయకులు

నార్నూర్: సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామ రక్ష అని సిర్పూర్(యూ) జెడ్పీటీసీ కోవ అరుణ అన్నారు. శుక్రవారం మండలంలోని గణేశ్‌పూర్, భీంపూర్ గొండుగూడలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బంగారు తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, దళితబంధు పథకాలు దేశంలో ఎక్కడా అమలు అవడం లేదన్నారు. దండారీ ఉత్సవాలకు రూ. 10వేల చొప్పున అందిస్తున్నారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, కనక ప్రభాకర్, బానోత్ గజానంద్ నాయక్, మెస్రం హన్మంతరావు, ఆడే సురేశ్, కాంబ్లే ఉద్ధవ్, కొరెళ్ల మహేందర్, సయ్యద్ ఖాశీం, షేక్ దాదే అలీ పాల్గొన్నారు.

ఇంటింటా బీఆర్‌ఎస్ ప్రచారం



బోథ్: ప్రచారం చేస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్



నేరడిగొండ: ప్రచారం చేస్తున్న నాయకులు

ఇచ్చోడ: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నవేగావ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అనిల్‌జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గాడ్గే సుభాష్, మహిముద్, పాండురంగ్, తృప్తి గంగాధర్ పాల్గొన్నారు.

బోథ్: బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బోథ్, సొనాల,సాకెర, కుచులాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, బోథ్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, సర్పంచులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కనుగుట్ట గ్రామంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ మల్లేపూల సుభాష్, రవీందర్ యాదవ్, బుచ్చన్న, రమణ, దీటి దేవిదాస్, గంగాధర్, కైలాస్, గంగయ్య పాల్గొన్నారు.

తాంసి: మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బోథ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అరుణ్, ధన్‌రాజ్, కృష్ణ, రఘు, కృష్ణారెడ్డి, అశోక్, గోవర్ధన్, మహేందర్, రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

నేరడిగొండ: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, వృద్ధులకు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పింఛన్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అంబేకర్ పండరి, రవీందర్ రెడ్డి, ఉప్పు పోశెట్టి శ్రీకాంత్, అశోక్, సురేందర్, లచ్చన్న, సుజిల్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోథ్: కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ శాంతి కుమారి, అసెంబ్లీ ఎన్నికల సమన్వయకర్త తుల అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బోథ్ అభ్యర్థి వన్నెల అశోక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బూర్గుల మల్లేష్, మల్లేపూల సత్యనారాయణ, షేక్ రజియా బేగం, శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్, నాజర్ అహ్మద్, సల్ల రవి, మహేందర్, కొండూరి రవి పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్ వైపే..

బోథ్: ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వకర్త తుల అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ గౌరవించాలని కోరారు. ఈఎన్నికల్లో అశోక్‌ను ఆదరించాలన్నారు. నాయకులు లక్ష్మణ్, ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలిచిన వెంటనే రుణమాఫీ చేస్తాం



కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రతిజ్ఞ చేస్తున్న కార్యకర్తలు

తలమడుగు: కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సుంకిడి, డోర్లి, కుచులాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గెలిచిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కల్యాణం రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబన్న, ప్రకాష్ రావు, పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని అంజీ, మామిడిగూడ, లింగాపూర్, వడగామ్, పాకిడిగూడ, పోల్లుగూడ గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. చేతి గుర్తుకే ఓటు వేసి ఖానాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మెస్రం నాగ్‌నాథ్, వెట్టి జాకేశ్వర్, ఆత్రం కల్యాణ్, రమేశ్ పాల్గొన్నారు.